# ప్రేమ మురం

- కలవకుంట్ల గురునాథపిళ్లై

మదనపల్లెలో మంగళవారంనాడు సంత జరుగుతుంది. చుట్టుప్రక్కల ల్లెల నుండి రైతులు సంతకు వచ్చి తమ తమ పంటలు అమ్మి తమకు వాల్సిన సరుకులు కొని తమ స్వస్థలాలకు వెళుతుంటారు. పట్నంలో ామూలు రోజులకన్నా ఆ రోజు జన సంచారం ఎక్కువగా వుంటుంది. స్సులు, ఆటోలు పాసింజర్లతో హడావుడిగా పరుగులు తీస్తుంటాయి. ంగళ్ళు, హోటళ్ళు, సినిమాలు, రోడ్లు జనాలతో క్రిక్కిరిసి వుంటాయి.

నేను ప్రస్తుతం మా మేనమామ ఇంట్లో వుండి చదువుకుంటున్నాను. ఆయన ్లోనే ఇంగ్లీషు మీడియం కాన్వెంట్‌లో గుమాస్తా. ఇంతకుముందు మేము తిరుప లో కాపురం వుండేవాళ్లం. ఇక్కడి బ్రాంచికి మేనేజ్‌మెంట్ మా మేనమామను విలీ చేస్తే ఈ సంవత్సరమే కొత్తగా ఇక్కటికొచ్చి చేరాం. మేమున్న అద్దె ఇల్లు డ్డీస్ కాలనీలో వుంది.

కాలేజీకి వెళ్లాలని రెడ్డీస్ కాలనీవద్ద బస్సె ను. బస్సు నిండుగా జనం పేర్చినట్టుంది. పోస్టా ు అంటూ కండక్టర్ చేతిలో రెండురూపాయ ంచి టిక్కెట్టు కొన్నాను.

"కాస్త వెనక్కు జరుగు. నీకు ప్రత్యేకంగా ప్పాలా?" నన్నే చూస్తూ గదిమాడు కండక్టరు.

ఎలాగో సందు చేసుకుని నాలుగడుగులు క్కు జరిగాను. అలా జరగడంతో పొరపాటున రి కాలో తొక్కాను. ఎవరా అంటూ తిరిగి ్తే ఆ మనిషి పహిల్వాన్‌లా వున్నాడు. పురి ్పిన మీసాలు, ఎర్రటి మిడిగుడ్లు, జబ్బలదాకా డిచిన చొక్కా...చూడగానే భయం వేసింది. టే అతనికి నలభై ఏళ్ళుండవచ్చు. చేసిన పొర టు సర్దుకోవడానికన్నట్లు అతనికి నమస్కరించి ్టగా అతడిని తాకి నా కళ్లకు చేయి అద్దుకు ను.

"సారీ అండీ" అన్నాను చేసిన పొరపాటుకు మ్పకుంటూ.

"అరె బద్మాష్...కాలెందుకు తొక్కావురా వా! కళ్ళు నెత్తికెక్కాయా? చూసుకుని నడవా తెలీదా? నిన్నిలా కాదురా..." అంటూ నన్ను ్డానికి చేయి పైకెత్తాడు.

"సారీ సార్... కావాలని..."

మాట పూర్తి కాకుండానే అతని చేయి బలంగా నా చెంపను తాకింది. ఆ దెబ్బకు అసంకల్పితంగా నా కళ్ళు బైర్లు కమ్మాయి. దెబ్బకు తట్టుకోలేక నా మేను వణకసాగింది. చెంప బూరెలా వుబ్బిపో యింది. కళ్ల వెంబడి నీళ్ళు జలజలా రాలాయి. చెంప తడుముకున్నాను. బిఏ ఫస్ట్ ఇయర్ చదివే జింక పిల్లలాంటి నేను, సింహంలాంటి అతడిపై తిర గబడడం అసాధ్యం. ఒకవేళ తిరగబడినా అతనిచేత చావు దెబ్బలు తినడం తప్ప ఒరిగేదేమీ ఉండదు. వస్తున్న కోపాన్ని బలవంతంగా నిగ్రహించుకు న్నాను. చుట్టూ వున్న వారంతా చోద్యం చూస్తు న్నారేగానీ ఏమిటీ అన్యాయం అంటూ ప్రశ్నించే వాడే లేడు.

"ఏమిటండీ! ఏమీ తెలియని పసితనం. పొరపా టున కాలు తొక్కాడు. తప్పు చేసానని తెలిసి సారీ చెప్పాడు. అర్భకుడ్ని అంతలా కొట్టాలా?"

నా వెనుక నుండి ఎవరో అనడం వినిపించింది.

ఫర్వాలేదు. మనుష్యుల్లో కొందరికైనా మాన వత్వం మిగిలే వుంది. నాపై సానుభూతి చిలుకరి స్తున్న అతడెవరా అంటూ తిరిగి చూసాను. ఉంటే అతనికి ముప్పై ఏళ్ళుండవచ్చు. మనిషి అందంగా వున్నాడు. పెరిగిన గడ్డం అతనికో వింత సోయగం కలిగిస్తున్నది. వేసుకున్న బట్టలు సాదాసీదాగా వున్నాయి. అప్రయత్నంగా అతనికేసి రెండు చేతులూ జోడించాను.

"కాలు తొక్కాడు, కొట్టాను. ఐతే ఏమైందిరా? నువ్వు వాడికి సపోర్టా. వాడికి జరిగిన సన్మానం నీకూ కావాలా? అలా వెనుక నుండి మొరగడం కాదు, చేతనైతే, చేవ వుంటే ముందుకు రారా" మృగంలాంటి ఆ మనిషి రొప్పుతున్నాడు.

ఇంతలో అనుకోని సంఘటన జరిగింది. వెనుక నున్న మనిషి మెరుపులా ముందుకు దూకడం, అంత లావు మనిషిని వంచి వీపుపై దబదబమని పిడిగుద్దులు గుద్దడం చూసి నాకు ఆశ్చర్యమేసింది. అంత లావు మనిషి 'అబ్బా' అంటూ నేలపై వాలిపో యాడు. సరిగ్గా అదే సమయంలో బస్సు శ్రీకృష్ణా కాంప్లెక్స్‌కు ఎదురుగా మెయిన్‌రోడ్‌పై ఆగింది. ఇదేదో పెద్ద గొడవే అయ్యేలాగుందే అనుకున్న నాకు ఆ మృగం లేచి గబగబా బస్సు దిగడం చూసి ఆనందమేసింది. సినిమాలో తమ అభిమాన హీరో విలన్ని చిత్తుచిత్తుగా తన్నే సీన్లో ప్రేక్షకులు ఈలలు వేస్తారే అలా ఈల వేయాలనిపించింది.

"నీ అంతు చూస్తారా? నేటితో నీకు భూమిపై నూకలు చెల్లిపోయాయి" బస్సు దిగిన మృగం అరుపులు వినిపించాయి. కొందరంతే మాటలు న్నంత పదునుగా చేతలుండవు.

"పోరా వెధవా! నీకు చేతనైంది చేసుకో. అంత రోషగాడివైతే బస్సు ఎందుకు దిగావురా? రా కొట్టు కుందాం" సవాలు చేసాడు నాపై సానుభూతి చూపించిన అతను.

నోరు తెరుచుకుని తమాషా చూస్తున్న కండక్ట ర్‌కు తన కర్తవ్యం గుర్తుకొచ్చిందేమో "రైట్...రైట్" అన్నాడు.

బస్సు కదిలింది.

నాకు సపోర్టుగా మాట్లాడిన వ్యక్తిని కన్నార్ప కుండా చూస్తున్నాను. అతనెవరో గుర్తుకొచ్చింది. సందేహం ఎంతమాత్రంలేదు. ఆయన సిద్దారెడ్డి.

★★★


మాది పెంచుపాడు. అప్పట్లో నేను తొమ్మిదో తరగతి చదివేవాడిని. మాది మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబం. మా నాన్న సుందరరామశా స్త్రిగారు. ఆయన బ్రాంచ్ పోస్టుమాస్టరుగా పని చేసేవారు. మాకు పెద్ద ఆస్తులేంలేవు. రెండెకరాల పొలం వుంది. పాడి ఆవు ఒకటుంది. మా అమ్మ కస్తూరి. నేనూ మా అక్క ఇద్దరే సంతానం. మా అక్కయ్య మదనపల్లెలో బాలికల కాలేజీలో ఇంటర్ చదివింది. మంచి మార్కులతో పాసైంది. బిఏలో చేర్పించాలని మా అక్క ప్రవీణ మొండికేసినా మా నాన్న ఇక చదివించలేనని చేతులెత్తేసాడు. అంతే


కాదు, మా అక్కయ్యకు పెళ్లి సంబంధాలు చూడడం మొదలుపెట్టాడు. మా అక్క మాత్రం ఇప్పుడిప్పుడే పెళ్లివద్దని మొండేకేసేది.

రానురాను పరిస్థితులు నాకూ అర్ధమవసాగాయి.

మా ఇంటికి పది ఇళ్ళ అవతల ప్రతాపరెడ్డిగారుండేవారు. వారికి రెండు బండల మిద్దెలు, ఏడెనిమిది కొట్టాలు, ఆవులు, మేకలు, గొర్రెలు... అబ్బో... వారిది పెద్ద సేద్యం. మా ఊరి భూములలో పాతిక భాగం వారివే. జీతగాళ్ళే పదిమంది దాకా ఉండేవారు. ఒక వంట మనిషికి ప్రొద్దస్తమానం వచ్చిపోయే అతిథి అభ్యాగతులకు వండి పెట్టడమే పని.

ఆయనకిద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు. కొ
కులు, కూతుళ్ళు, కోడళ్లు, అల్లుళ్లు, ప్రతాప
దంపతులు, ఆయన అమ్మానాన్నలు, మనుమ
మనవరాళ్ళు... ఒక్కమాటలో చెప్పాలంటే అ
సత్రంలా ఉండేది. కడగొట్టువాడు సిద్ధారెడ్డి. అ
కింకా పెళ్లికాలేదు. అప్పట్లో యంబిబిఎస్ రెం
సంవత్సరం చదివేవాడు. ఆయన పల్లెలో
దుగా కనిపించేవాడు. నేను బక్కపలుచగా, ఎర్ర
కాస్త ముద్దుగా కనిపించేవాడినేమో నాతో ఆ
యంగా మాట్లాడేవాడు. వచ్చినప్పుడల్లా ఖ
లకు ఉంచుకోమని రెండు వందలో, మూడు
దలో ఇచ్చేవాడు. నాపైన అంత అభిమానం ప్ర
ర్శించడానికి కారణం మా అక్క ప్రవీణ
విషయం నాకు రానురాను అర్ధమవసాగింది.
అక్కను సిద్ధారెడ్డి ప్రేమించాడనీ, పెళ్లాడతా
అనుకున్నాను. కానీ ఆస్తి, అంతస్తు, కులా
అడ్డొస్తాయనే విషయం అప్పట్లో నాకు
యదు. మా అక్కయ్య చలాకీగా మాట్లాడ





## రాజ్

ఇప్పుడు సంగీత చాలా హేపీగా ఉంది. 'నా ీట్ల కోసం నిర్మాతలు చాలా ఇంట్రెస్ట్ చూపి న్నారు' అంటోంది సంగీత. పితామాగన్ నిమాకి ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్న ంగీత తెలుగుతో పాటూ కన్నడ చిత్రాల్లో లా బిజీగా ఉంది. 'కన్నడం, తెలుగులో నేని డు బిజీ హీరోయిన్‌ని. మంచి పాత్రలు వస్తే మ్యూనరేషన్ గురించి ఆలోచించడం లేదు. కొచ్చే పాత్రలు నన్ను బిజీగా మార్చేస్తు యి. తెలుగులో నటించి మంచి పేరు తెచ్చు ంటే ఇతర భాషా చిత్రాల్లో అవకాశాలు నల్ని వెదుక్కుంటూ వస్తాయి' అంటోంది బొద్దుగుమ్మ.


ఆమె అంత అందగత్తె మా చుట్టుప్రక్కల మరె క్కడా ఉండదనేవాళ్ళు. ఆమెతో సిద్ధారెడ్డికి ఎప్పుడు, ఎక్కడ, ఎలా పరిచయమయిందో తెలి యదు. వాళ్ళు ప్రేమించుకున్నారనీ, మదనపల్లెలో మా అక్క ఇంటర్ చదివే రోజుల్లో వాళ్ళు కలుసు కునేవారనీ మా ఊరంతా గుసగుసలు వ్యాపిం చాయి. ఫ్రీడం పార్కులో చెట్టాపట్టాలేసుకుని కని పించారని కొందరు, శ్రీకృష్ణ థియేటర్‌లో కనిపించా రని కొందరు, దేవాలయంవద్ద కనిపించారని కొందరు చెప్పుకునేవాళ్ళు. సామాన్యంగా ఇటు వంటి వార్తలు ప్రేమికుల ఇళ్ళల్లో చెప్పడానికి ఎవరూ సాహసించరు. ఎవరో శ్రేయోభిలాషి ముందుగా మా నాన్న చెవిలో ఊదాడు. అందుకే నేమో మా అక్కయ్యకు పై చదువులు చదివించలే దని అనుకున్నాను. ఆపైన మా అక్కయ్యకు ఎన్నో కట్టుబాట్లు విధించారు. మా అక్కయ్య సిద్ధారెడ్డిని తప్ప మరెవర్నీ పెళ్ళాడనని తెగేసి చెప్పింది. మా నాన్న, మా అక్కయ్యను కొట్టడం, తిట్టడం ఎన్నో సార్లు చూసాను.

ఒకరోజు ప్రతాపరెడ్డికి కొడుకు ప్రేమ విషయం తెలిసిపోయింది. ఆ రోజు ప్రతాపరెడ్డికీ, సిద్ధారెడ్డికి పెద్ద గొడవే జరిగింది. ఒకరోజు ప్రతాప రెడ్డి తన అనుయాయులతో మా తండ్రిపై కొట్లా టకి వచ్చేసాడు.

"ఒరేయ్ సుందరరామయ్యా! బైటకు రారా. ఏదో పెద్దమనిషివని అనుకున్నాను. కూతుర్ని కట్టు బాట్లలో పెట్టుకోకుండా వూరిపై వదిలావా? ఆస్తి, అంతస్థులున్న నా కొడుకుకు గాలం వేసారా? నేటితో నీవో నేనో తేలిపోవాలి" అంటూ నానా దుర్భాషలాడాడు. అంతటితో ఊరుకోకుండా మా నాన్నను ఇంటి బైటకు ఈడ్చి కొట్టాడు. ఇరుగుపొ రుగులు తమాషా చూసేవారేగానీ తగాదా తీర్చే వాళ్ళు లేకపోయారు.

"రేయ్! రెండుమూడురోజుల్లో వూరు ఖాళీ చేసి వెళ్ళిపోవాలి. లేకుంటే నీ రక్తం కళ్ళజూస్తా" అంటూ వార్నింగ్ ఇచ్చి వెళ్ళిపోయాడు.

ఆ రోజు రాత్రి మాకెవ్వరికీ మనశ్శాంతిలేదు. తెల్లారిలేచి చూస్తే నాన్న ఇంట్లో లేడు. ఇంటి ముందున్న చింతమానుకు ఉరి వేసుకుని మరణిం చాడు. ఏడుపులు, పెడబొబ్బలతో... తరువాత వార్త బంధువర్గాలకు చేర వేసాను. దహన సంస్కారాలకు మా మేనమామలిద్దరు, ఇతర బంధువులు చేరారు. జరగవలసిన కార్య క్రమం జరిగిపోయింది. ఆ రాత్రికి రాత్రే అమ్మా, అక్క నెల్లూరులో వున్న పెద్దమామయ్యగారిం ట్లోనూ, తిరుపతిలో వుంటున్న చినమామయ్యగా రింట్లోనూ నేనుండి చదువుకునేటట్లు తీర్మాన మైంది. అలా మేము పెంచుపాడును వదిలాము.




***

కాసేపటిలో గవర్నమెంటు ఆస్పత్రి ముందు బస్సాగింది. సిద్ధారెడ్డి బస్సు దిగాడు. నేనూ ఆయన వెంట బస్సు దిగాను.

"సిద్ధారెడ్డిగారు బాగున్నారా?" పలకరించాను.

సిద్ధారెడ్డి పరిశీలనగా నన్ను చూసాడు.

"అరె వాసూ! నువ్వా? ఎన్నాళ్ళకెన్నాళ్ళకు? మీకోసం మూడేళ్ళుగా జిల్లా మొత్తం తిరిగాను. ఊరిలో జరిగిన కథలన్నీ విన్నాను. ఇక మిమ్మల్ని చూసే భాగ్యంలేదేమో, రాదేమో అనుకున్నాను. ఇప్పటికి అనుకోకుండా కలిసాము. మీ అమ్మగారు బాగున్నారా? మీ అక్కయ్యకు పెళ్ళి జరిగిపో యిందా?" అంటున్న అతని కళ్ళల్లో ఆరాటం ప్రస్ఫుటంగా కనిపించింది.

'లేదు' అనే ఆ ఒక్క మాట నా నోటి నుండి వినాలన్నట్లు ఆతృతగా ఎదురు చూస్తున్నాడు.

యుగాలు దాటినా, తరాలు మారినా ప్రేమ అనేదొక మహత్తరమైన, మధురమైన భావన. ఈ ప్రేమకు జాతి, మతము, కులము, పెద్దా చిన్నా, అన్నా నాన్నా ఏదీ ఎవరూ అడ్డుపడేలా లేరు. చదువు చట్టుబండలైంది. ఉన్న ఆస్తిని, ఊరిని, చివరకు అమ్మానాన్నలను వదిలి పిచ్చిపట్టినట్లు దేశాలు పట్టుకు తిరిగిన ఈ సిద్ధారెడ్డిని చూస్తే మనసు ఆర్ద్రమైంది. ప్రేమ నిషా ఎంతటిదో, ప్రేమ ఎంత అమరమైందో నాకు అర్థమైంది. అయినా ఇంకా ఏదో అనుమానం నాలో కదలాడుతోంది.

"సిద్ధారెడ్డిగారూ! ముసుగులో గుద్దులాట ఎందుకు? నిజంగా మీరు మా అక్కయ్యను ప్రేమి స్తున్నారా? పెళ్ళాడదామనే ఇంకా అనుకుంటు న్నారా?" అన్నాను.

"అంటే మీ అక్కయ్యకింకా పెళ్ళి కాలేదన్న మాట. థాంక్‌గాడ్! నేనెంత అదృష్టవంతుడ్ని. చెప్పు ఆవిడెక్కడుందో? మీ అక్కయ్యకు మెడలో తాళి కట్టి నీ ముందు నిలిచేవరకూ నీవు నమ్మేలా లేవు" నవ్వుతూ చెప్పాడు సిద్ధారెడ్డి.

ఇంతటి ప్రేమను పొందిన మా అక్కయ్య ఎంత అదృష్టవంతురాలో నాకు అర్థమైంది. ఇక ఏమీ ఆలోచించకుండా మా అక్కయ్య అడ్రస్ వ్రాసి సిద్ధారెడ్డి చేతికిచ్చాను. ఆనందంగా వెడు తున్న అతడికేసి కనుచూపుమేరా టాటా చెబుతూ నిల్చుండిపోయాను.

★